# కర్మ

శ్రీమతి కె. స్వర్ణలత

ప్రియా!

దరిగానని దుఃఖసాగరములో మున్గియున్న యీ సమయంలో నీదగ్గర్నించి జాబు వచ్చింది. నీదగ్గర్నించి వచ్చిన జాబు నాకు కొంత క్షణిక సుఖాన్నివ్వగలిగింది. నీజాబు, యీ దినాన్నే చేరక వున్నపక్షంలో నీశశి దాన్ని చూసేదికాదు. నీవు యీ రెండు వసంతాలనుంచీ యెక్కడ వున్నదీ, యేంచేస్తున్నదీ తెలియక అంధకారంలో అన్వేషణలా వెదుకుతున్నా నీ జాడకోసం.

ఆరోజున నీవు నేను అచెట్టుచాటున నిండు జాబిల్లివెలుగు నీడలలో ఆడిన ఆటలు పాడిన పాటలు హృదయంలో యింకా ప్రతిధ్వనిస్తున్నాయ్. జ్ఞప్తికి తెచ్చుకో. మన బాల్యాన్ని తలుచుకుంటే దిగులేస్తుంది, అలాటి ఆనందదినాలు తిరిగి రావని.

నా హృదయంలో వున్నబాధను ఒక్కసారి యెవరితోనైనా చెప్పుకోవాలి—హృదయం శాంతించాలి—అయినా యీ లోకంలో నాకు సానుభూతి చూపించేవాళ్ళు లేరు, నీవుతప్ప. అంచేత నా ఆవేదనంతా ఆఖరిసారి నీకే తెలియజేసి దుఃఖమయ ప్రపంచాన్ని విడవాలనివుంది,

నీవు నన్ను విడిచిన రెండు నెలలు పూర్తి కాకుండానే దైవసమానుడైన నాన్నగారు యీ లోకాన్ని విడిచారు. అప్పు తెచ్చిన అయిదు వేల కోసం బాకీలవాళ్ళు యింటికొచ్చి వేధిస్తున్నారు. అప్పుతీరే విధానం కన్పించడంలేదు. అగమ్య గోచరంగా వుంది మా అమ్మకీ నాకూ. ఆలోచిస్తున్నాము, యేంచెయ్యాలా? అంటూ.

నా మేనమామ ఒకాయన నాకు సంబంధం తీసుకొచ్చాడు. ఆయనకు రెండోపెళ్ళట. 'ఆ సంబంధం మన అమ్మాయికి చేస్తే అయిదువేల అప్పు అట్టేతీరుతుంది' అని అమ్మతో చెప్పారు. నాగొంతు కొక్కయ్యాకమ్మాఅంటూ యేడ్చాను. నా గోల అలకించేవాళ్లెవరు? అమ్మ ఆ వివాహాని కంగీకరించింది. పెళ్ళయిపోయింది—అప్పుతీరింది.

ఆయనకు డబ్భైయేళ్లుంటాయి. నీవే నా రాణివి...సౌఖ్యాలివి ... 'యేవేవో అన్నాడు... యెట్లా ఆయనతో కాపరం...యెన్నో రాత్రులు ఆయన్ని కష్టపెట్టేను...తలగడదిండు తడిచేది నా అశ్రుధారతో...కాలప్రవాహం కదలిపోతోంది... మూడు నెలలలోనే ముసలిభర్త మూశాడు కళ్ళు... ఆస్తికోసం వారసులు పోట్లాడుకుంటున్నారు...వంటిమీదవున్న నగలతో దిక్కుమాలిన పక్షిలా జీవిస్తున్న అమ్మదగ్గర చేరాను...

ఉన్న నగలన్నీ అమ్ముకుని తిన్నాం...కూటికి లేక కూలిపనికి వెళ్లడం మొదలుపెట్టేను.

ఆరోజున జీతం యిస్తారు...అమ్మ యింట్లో ఆకలితో అలమటిస్తుంది...జీతం త్వరలో యిస్తే యింటికెళ్ళి కాస్త గంజి కాసిపోసి అమ్మను బ్రతికించుకోవాలనుకున్నా ...... కూలీలందరూ వెళ్ళిపోయారు జీతాలు తీసుకొని...నాకు మాత్రం యింకా జీతం యివ్వలేదు..."పిల్లా; యిటు రా" అంటూ పిలిచాడు గుమాస్తా...'జీతం యివ్వండి త్వరగా వెళ్లాలి" అంటూ దగ్గరకు చేరాను...నా చేతులు పట్టుకున్నాడు...నా శరీరం నాకు తెలియకుండానే కంపించింది ... "నిన్నెంతో ప్రేమించాను—ఒక్కసారి నా బాహువుల్ని అలంకరించవూ—నీవు నాదానివి" అంటూ బలత్కరించబోయాడు...చేతికి దొరికిన పిట్టలావుంది నాపని... బ్రతిమాలాను విడిపించుకోడాని ప్రయత్నించా—చేతిని ఒక్కసారి కరిచేశాను...'అమ్మా' అంటూ విడిపించాడు నాచేతిని...వాయువేగంగా పరుగెత్తుకుంటూ యింటికెళ్ళాను.

అమ్మ జీవనజ్యోతి అప్పటికే ఆరిపోయింది... కన్నీరు కన్నీరుగా యేడ్చాను...ఆదరించే దిక్కు అరచినా లభించలా...చీకటి...అంతా నిశ్శబ్దం...ఆ రాత్రి యెట్లాగడిచిందో ? ...తెల్లవారింది...దారిని పోతూ చూశాడు నా అవస్థని ఆరుణ్ ...ఆదరంతో సమీపించి విషయాన్ని తెలుసుకున్నాడు...అమ్మకు అంత్యక్రియలు జరిపించాడు.

తనతోపాటు తన యింట్లోనే వుండమన్నాడు ...అరుణ్ అమ్మ నన్ను ఆడిపోసుకుంటోంది... అరుణ్ భరించలేకపోయాడు...నాతోపాటు యీ వూరు వచ్చేశాడు ఆయనకూడా...నన్నో సత్రంలో వుంచి వుద్యోగంకోసం ప్రయత్నించాడు...ఆయన బజారు వెళ్ళి యెక్కని అంగడి దిగనిఅంగడి లేదు నిరాశతో యిల్లుచేరేవాడు ... యిప్పుడే ఆయన, యెవరో యీరోజున వస్తే ఆలోచించి చెబుతా నన్నారట...వెళ్లాడు. ఇంతకీ ఆయన కష్టపడడానికి నేనేగా కారణం... నేను యీ లోకాన్ని విడిచేస్తే?...

...నేను చేయదలిచే పనికి యేమని విచారిస్తాడో...యిదే నా కలానికీ...నా జీవితానికి... ఆఖరిఘట్టం...విచారించకు...నాకు శాంతివుండదు.

సీ

'శశి.'


## ఈశ్వర్స్

### రత్నపురుష లేహ్యాం

శుక్లనష్టము, మలబద్ధము, నరముల బలహీనత, నీరసము తగ్గించి బలము, కండపుష్టి, రక్తము, వీర్యవృద్ధి నిచ్చును.

## గనోక్యోల్

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకు లోబడనికేసులలో సహితము యిది కుదుర్చును. మూత్రనాళిమందలి మంట, రసివంటి చెడ్డనీరు స్రవించుట అద్భుతముగ తగ్గించును.

## కుముద

స్త్రీల తెల్ల, ఎర్రకుసుమలు, అకాలబహిష్టు, బుతుశూల, వెన్నునొప్పి, గుండెనొప్పి, తగ్గించును. బుతురక్తమును జారీచేయును. గర్భపాతమును కాకుండచేయును.

అని గొప్ప మందులషాపులయందును దొరకును

## ఈశ్వర ఫార్మసీ,

మద్రాసు.


## స్వీకారం

జంషడ్పూర్ ఆంధ్రనాటక సాహిత్యసంఘం వారి 'రజితోత్సవసంచిక'. వెల ఒకరూపాయి. ప్రాప్తిస్థానం: ఆంధ్రనాటక సాహిత్యసంఘం జంషడ్పూరు.

పరరాష్ట్రాలకు వలసపోయిన ఆంధ్రులెందరో వున్నారు. మారిషస్‌లో, జంషెడ్పూర్‌లో, ఖరగ్‌పూర్‌లో, ఆఫ్రికాలో, బొంబాయిలో యెందరో యెప్పుడో వెళ్ళి, వుద్యోగమో, వ్యాపారమో చేసుకుంటూ స్థిరపడిపోయారు.

జంషడ్పూర్‌లోని ఆంధ్రులు కేవలం వుదర పోషణమే తమతమ జీవితవృత్తిగా భావించక ఒక సంఘం అంటూ యేర్పరచారు. సాహిత్య, నాటక, గ్రంథాలయి, పాఠశాలాశాఖలను యేర్పాటుచేసి ఆంధ్రాభ్యున్నతికి తోడ్పడుతున్నారు. ఈసంచికలో అక్కడఆంధ్రులుచేస్తున్నకృషి సమగ్రంగా వివరించబడింది. ఇంకా యితరవ్యాసాలుకూడా అనేకం వున్నాయి.

* * *

## శ్రీ సాయిస్తోత్రం

(గేయలో). సూ. నారాయణ. సు. దీక్షితులుగార్లరచన. ప్రాప్తిస్థానం: పడోసీ పబ్లికేషన్స్. శ్రీ సాయిభక్తమండలి. పుంగనూరు, వెల రెండణాలు, సాయిభక్తులకు వుపయుక్తమైన గ్రంథం.

---

## జాగ్రత్త

భర్త—(భార్యతో) కొబ్బరిచెట్టున కాయలు యెవరు యెత్తుకొనిపోకుండా ఒకకన్ను వేసివుంచేం?

భార్య—దానికంత భయమెందుకండీ? మడి బట్టకట్టుకున్నాం. ఏదొంగా చెట్టుయెక్కడు.

—రాధాకృష్ణ ఒంగోలు.